క్లుప్తంగా

దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు



ఆలయం వద్ద గ్రామస్తులతో పాండురంగారెడ్డి

పెద్దవూర: దేవాలయాలు ఆధ్యాత్మికతతో కూడిన మానసిక ప్రశాంతతకు నిలయాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కాంసానిగూడెంలో నూతనంగా నిర్మిస్తున్న కోదండ రామాలయాన్ని గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. దేవాలయం ముందు తన సొంత ఖర్చులతో ధ్వజస్తంభం ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, నాయకులు బుర్రి రాంరెడ్డి, తిరుమల్‌యాదవ్, కొండల్, వెంకటేశ్వర్లు, పరమేష్, ఆంజనేయులు, సతీష్, సైదులు, శ్రీను, మట్టయ్య, గోపాల్, ముత్యాలు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎంఏ ఖాన్ సేవలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : సీపీఎం నాయకుడు మాజీ కౌన్సిలర్ ఎంఏ ఖాన్(70) పార్టీకి చేసిన సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. పట్టణంలోని అశోక్ నగర్‌లోని ఎంఏ ఖాన్ నివాసంలో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడారు. సీఐటీయూ నాయకుడిగా, ఆవాజ్ రాష్ట్ర నాయకుడిగా అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు డబ్బికార్ మల్లేశ్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, అయూబ్, మంగారెడ్డి, పరశురాములు, అంజాద్, జర్నలిస్టులు ఖాజా హమీదొద్దీన్, అస్లాం, అయ్యూబ్, ఖాజా నాజీమొద్దీన్, మంద లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడెం వాసికి గ్రూప్‌-3లో 182వ ర్యాంకు



గోళ్ల వెంకటేష్

త్రిపురారం : ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్‌-3 ఫలితాల్లో మండలంలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన గోళ్ల మల్లయ్య శ్రీలత కుమారుడు వెంకటేష్ గ్రూప్‌-3లో 182వ ర్యాంక్ సాధించాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఈ ఘనత సాధించినట్లు పేర్కొన్నాడు.

చట్టాలపై అవగాహన కల్పించాలి



మిర్యాలగూడ టౌన్ : వినియోగదారులకు చట్టాలపై అవగాహన కల్పించాలని వినియోగదారుల సంఘం డివిజన్ అధ్యక్షుడు చీతిరాల సాంబశివరావు అన్నారు. వినియోగదారులు చాలా వరకు ప్యాకింగ్ పదార్థాల తూకల్లో నష్టపోతున్నారని వారికి న్యాయం చేయాలని కోరారు. వినియోగదారులు కొనే ప్రతి దాంట్లో మోసపోతున్నారన్నారు. కొనే ఆహార పదా ర్థాల నుంచి కొలతల్లో కూడా ప్రజలు వ్యాపారుల చేతిలో మోసపోతున్నారని తెలి పారు. ఆహార పదార్థాల్లో నాణ్యత లేకపోగా కల్తీతో ఉంటున్నాయని, కొలతల్లో చాలా తేడా ఉంటుందన్నారు. వినియోగదారుల చట్టాలు ఉన్నా పరిష్కారాలు కనపడటం లేదన్నారు.

జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

దేవరకొండ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిపై అసెంబ్లీలో సస్పెన్షన్ వేటు అప్రజాస్వామికమని బీఆర్‌ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం దేవరకొండ పట్టణంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రమేష్‌నాయక్, రవీందర్, మధు, చంద్రమౌళీ, ప్రవీణ్, జమీర్, ఖాదర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన రంగుల పండుగ

మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జున సాగర్ నియోజకవర్గాల్లో శుక్రవారం రంగుల పండుగ (హోలి) ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా మహిళలు, చిన్నారులు, పెద్దలు యువత ఒకరికొకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

– సాక్షి,నెట్‌వర్క్



పెద్దవూర : బట్టుగూడెంలో మిరప చేనులో హోలీ ఆడుతూ సెల్ఫీ తీసుకుంటున్న కూలీలు



మిర్యాలగూడ : హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు



పెద్దవూర : హోలీ సంబరాల్లో మహిళలతో చిన్నారులు



మిర్యాలగూడ అర్బన్ : హోలీ వేడుకల్లో పాల్గొన్న సబ్‌కలెక్టర్ అమిత్ నారాయణ్, అధికారులు, వివిధ సంఘాల నాయకులు



హాలియా : సాయిప్రతాప్ నగర్‌లో హోలీ వేడుకల్లో మహిళలు



తిరుమలగిరి (నాగార్జునసాగర్) : కేజీబీవీ పాఠశాలలో..



చందంపేట : హోలీ వేడుకల్లో యువత



నాగార్జున సాగర్‌లో..



పెద్దవూర : హోలీ సంబరాల్లో చిన్నారులు



కొండమల్లేపల్లిలో..



గుర్రంపోడు : కొప్పోలులో యువకుల హోలీ సంబరాలు



దేవరకొండ : పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..



త్రిపురారంలో హోలీ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



చింతపల్లిలో..



త్రిపురారం : పెద్దదేవులపల్లిలో



తిరుమలగిరి(నాగార్జునసాగర్) : జాల్‌తండాలో..

జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు



కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వేములపల్లి : తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయాలకు జాతరలు ప్రతీకలుగా నిలుస్తాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆమనగల్లులోని శ్రీపార్వతీ రామలింగేశ్వరస్వామి జాతరలో ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం జాతర సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సైకిలాబ్‌నాయక్, చిరుమర్రి కృష్ణయ్య, ఆలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, నాయకులు కృపయ్య, పిల్లల సందీప్, ఎల్కపల్లి వెంకటేష్, వల్లంపట్ల ప్రవీణ్, పుట్టల ప్రవీణ్ పాల్గొన్నారు.

గ్రూప్‌-1లో 502.5 మార్కులు



తల్లిదండ్రులతో రుచిత

కొండమల్లేపల్లి : మండల కేంద్రానికి చెందిన ఎల్లబోయిన రవి, శోభ దంపతుల కుమార్తె ఎల్లేబోయిన రుచిత ఇటీవల విడుదలైన గ్రూప్‌–1 ఫలితాల్లో మొదటి ప్రయత్నంలోనే 502.5 మార్కులు సాధించింది. 2019 నుంచి ఇంటి వద్దే ఉంటూ పోటీపరీక్షలకు సిద్ధమైంది. తాజాగా గ్రూప్‌–1 ఫలితాల్లో 502.5మార్కులు సాధించింది. కాగా రుచితను తల్లిదండ్రులు, తల్లిదండ్రులు, పట్టణవాసులు అభినందిస్తున్నారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం



స్వామివారిని ఊరేగిస్తున్న ఉత్సవ నిర్వాహకులు

త్రిపురారం : నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామంలో శాలివాహన కాలంనాటి పురాతన దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ పద్మావతి, అలివేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి వారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున స్వామి వారి అమ్మవార్ల కళ్యాణం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ కార్యక్రమాన్ని అర్చకులు ప్రతాపపురం వెంకటాచార్యులు, ప్రతాపపురం రామచార్యుల సమక్ష్యంలో యజ్ఞాచార్యులు ప్రతాపపురం మత్స్యగిరి స్వామి వారు వేద మంత్రోచ్ఛరణల పడుమ స్వామి వారు అమ్మవార్లకు ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించి తిరుకల్యాణం జరిపించారు. కల్యాణానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యంలు, వివిధ ప్రాంతాలతో పాటు చుట్టపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 5000మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారి అమ్మవార్లను సంస్కృతిక కార్యక్రమాల నడుమ గ్రామ వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు కల్పించారు. ఆలయ చైర్మన్ యడవెల్లి విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్ స్థానిక నాయకులు, గ్రామపెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీతిరుపతమ్మ కల్యాణం

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారంలో గల వ్యవసాయ పొలాల వద్ద స్వయంభుగా వెలిసిన శ్రీగోపయ్య సమేత శ్రీలక్ష్మీతిరుపతమ్మ కల్యాణ మహోత్సవాన్ని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవంలో భాగంగా మాజీ ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి– రాధ, కదిర వెంకటరెడ్డి, చక్కెర వీరారెడ్డి దంపతులు పసుపు కుంకుమ, పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



స్వామివార్లకు తలంబ్రాలు పోస్తున్న గోపిరెడ్డి, రాధ దంపతులు

ఢీ -25 కాల్వ గేటు దించిన రైతులు



ఢీ-25 కాల్వ గేటు రైతులు దించడంతో తిరిగి పైకి ఎత్తుతున్న సిబ్బంది

గుర్రంపోడు : ఏఎమ్మార్పీ ఢీ–25 లో చివరి ఆయకట్టుకు నీరందించేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలకు కొందరు రైతులు శనివారం కోయగూరవాని బావి వద్ద మేజర్ గేటును దించడంతో ప్రతిబంధకం ఏర్పడింది. 18కిలోమీటర్ల పొడవునా 20 వేల ఎకరాల ఆయకట్టులోని ఈ మేజర్‌లో చివరి ఆయకట్టు గల మారేపల్లి గ్రామ పరిధిలో నీరందక పంటలు ఎండుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేయడంతో కలెక్టర్, చీఫ్ ఇంజనీర్‌లు స్వయంగా కాల్వ వెంబడి పర్యటించి అనాధికారికంగా రైతులు ఏర్పాటు చేసుకున్న పైపులు తొలగించి, గండ్లు పూడ్చి, చేపల చెరువులకు నీళ్లు మళ్లించకుండా నిలిపి కింది ఆయకట్టుకు నీరందించాలని సూచించారు. దీంతో రెండు రోజులుగా కాల్వ పక్క రైతులు ఏర్పాటు చేసుకున్న పైపులు, గండ్లు తొలగించి అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారు. తమ పొలాలకు నీరు పారేలా ఏర్పాటు చేసుకున్న గండ్లు పూడ్చారన్న అక్కసుతో ఏకంగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గేటును కిందకు దించారు. కాల్వలో నీరు ఆగిన సమాచారం తెలుసుకున్న అధికారులు తిరిగి గేటును పైకి ఎత్తారు. గేటు దించడంతో కింది ఆయకట్టుకు నీరు మరితం ఆలస్యమవుతందని, గేటు దించిన వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గేట్ల జోలికి ఎవరూ పోవద్దు

కాల్వలపై అనధికారికంగా తూములు, చేపల చెరువులకు నీరు మళ్లించడం, గేట్ల జోలికి వెళ్లడం తదితర చర్యలకు పాల్పడే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని గుర్రంపోడు ఎస్‌ఐ పసుపులేటి మధు ఒక ప్రకటనలో హెచ్చరించారు. రైతులు ఎవరూ గేట్లు ఎత్తడం, దించడం చేయవద్దని, ఎదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దఅడిశర్లపల్లి : కొండమల్లేపల్లి సబ్ స్టేషన్ మరమ్మత్తుల నేపథ్యంలో శనివారం పెద్దఅడిశర్లపల్లి మండల పరిధిలోని గుడిపల్లి, అంగడిపేట, పుట్టంగండి, అజ్మాపురం సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న ట్లు ఏఈ కావ్య శుక్రవా రం ప్రకటనలో తెలిపారు.

కొండమల్లేపల్లి : పట్టణ కేంద్రంలోని స్థానిక హైదరాబాద్ రోడ్డులోని 132కేవీ విద్యుత్ ఉప కేంద్రంలో సాంకేతిక మరమ్మతులు చేస్తున్నందున శనివారం సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు మండలంతో పాటు నేరెడుగొమ్ము, అంగడిపేటలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏడీఎస్. సైదులు, దేవోజినాయక్ తెలిపారు.